


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 20 జులై 2025 | పేజీలు 8


# మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే అభివృద్ధి సాధ్యం

**- రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**



**మక్తల్ మేజర్ న్యూస్ :** మహిళలు ఆర్థికంగా ఎదిగితే జిల్లా, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మన దేశానికి భారత మాత అని పేరుందని, రాష్ట్రానికి తెలుగు తల్లి ఉందని, అన్ని నదులు కూడా మహిళల పేర్లతోనే ఉన్నాయని మహిళకు అంత శక్తి ఉందని ఆయన చెప్పారు. శనివారం పట్టణ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మక్తల్ నియోజక వర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక డైరీ డెవలప్మెంట్ క్రీడలు యువజన సర్వీసులు మత్స్యశాఖ మంత్రివర్యులు డా వాకిటి శ్రీహరి, నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మంత్రికి మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ మక్తల్ నియోజకవర్గంలోని అమరచింత, నర్వ, ఉట్కూర్ మండలాల్లోని మహిళాసమాఖ్య సంఘాలకు 1,08,00,000/- ఒక్కకోటి ఎనిమిది లక్షల రూపాయలు లతో ప్రభుత్వం అందించిన 3 ఇందిరా మహిళా శక్తి ఆర్టీసీ బస్సులను, 10 లక్షల వ్యయం గల సంచార చేపల విక్రయ కేంద్ర వ్యాన్ ను ప్రారంభించారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి సంబరాలలో మంత్రి, కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ముందుగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ప్రగతికి పెద్దపీట వేసిందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభమైన పావలా వడ్డీ పథకాలు నేడు మళ్ళీ ఇందిరమ్మ రాజ్యంలోని రేవంత్ ప్రభుత్వంలో మళ్ళీ అమలు అవుతున్నాయని చెప్పారు. మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణంతో పాటు బస్సులకు వారినే యజమానులను చేస్తున్నామన్నారు. ఒకప్పుడు ఒక మహిళ హైదరాబాద్ వెళ్ళి రావాలంటే 700 బస్సు ఛార్జీలు అయ్యేవని, కానీ ఇప్పుడు 7 పైసల ఖర్చు లేకుండా వెళ్లి రావచ్చన్నారు. మహిళల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తున్నామన్నారు. ఉచిత కరెంటు పథకం కింద మక్తల్ నియోజకవర్గంలో నెలకు రూ.72లక్షలు చెల్లించడం జరుగుతుందని చెప్పారు. కళ్యాణలక్ష్మి షాదీముబారక్ ఆర్థిక సహాయాన్ని కూడా మహిళల పేరిటనే ఇస్తున్నామన్నారు. గతంలో ఏడాదికి ఒకసారి కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఇస్తే ఇప్పుడు మూడు నెలలకు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం



మిగతా 2లో

# అర్హులైన దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలను అందజేస్తాం

**- పారదర్శకంగా జాబితాను ఎంపిక చేయాలి**

**- స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ యాదయ్య**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** తెలంగాణ వికలాంగుల సహకార కార్పొరేషన్ ద్వారా దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలను అందించేందుకు అర్హులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారుల సహాయంతో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు అదనపు కలెక్టర్ హాజరయ్యారు. తెలంగాణ వికలాంగుల సహకార కార్పొరేషన్ ద్వారా దివ్యాంగులకు పంపిణీ చేయనున్న ఉపకరణాల కోసం వనపర్తి జిల్లాలోని దివ్యాంగులు ఇదివరకే ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకాగా వాటిని సంబంధిత శాఖఅధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. అదనపుకలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ వికలాంగుల సహకార కార్పొరేషన్ ద్వారా దివ్యాంగులకు వివిధ సహాయ ఉపకరణాలు పంపిణీ చేసేందుకు ఇటీవల నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకోసం, ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా వివిధ ఉపకరణాల కోసం మొత్తం 215 ధరఖాస్తులు వచ్చాయన్నారు. దివ్యాంగులకు పంపిణీ చేయనున్నఉపకరణాల్లో వనపర్తి జిల్లాకు రెట్రోఫిటెడ్ మోటార్ వెహికల్స్ 40 మంజూరు చేయగా, 136 దరఖాస్తులు వచ్చాయన్నారు. బ్యాటరీ వీల్‌చైర్‌లు 12 మంజూరుచేయగా 14 దరఖాస్తులు వచ్చాయన్నారు. మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్ 16 మంజూరు చేయగా 14 దరఖాస్తులు, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వాహనం 1 మంజూరు కాగా దరఖాస్తులు 26, హైబ్రిడ్ వీల్ ఛైర్ 4 మంజూరు కాగా 8 దరఖాస్తులు, లాప్టాప్ లు 14 మంజూరు కాగా 6 దరఖాస్తులు, ఉన్నత విద్య కోసం లాప్టాప్‌లు 6 మంజూరు కాగా 6 దరఖాస్తులు, 5జీ స్మార్ట్ఫోన్స్ 2 మంజూరు కాగా దరఖాస్తులు 5 వచ్చాయన్నారు. టాబ్స్ 10 మంజూరు కాగా ఒక్క దరఖాస్తు కూడా రాలేదన్నారు. ఆయా ఉపకరణాల పంపిణీ కోసం అర్హులైన దరఖాస్తుదారుల నుండి ధ్రువపత్రాలను వెరిఫై చేసి పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, రవాణా శాఖ అధికారిని మానస, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు భారీ వరద ప్రవాహం

**- 23 ప్రాజెక్టు గేట్లు ఎక్కి దిగువకు నీటి విడుదల**

**- ఒక లక్ష 14 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది**



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులోకి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతుంది అంతే మొత్తంలో కూడా దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటి విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి మట్టం 7,279 టీఎంసీలుగా ఉన్నది. స్పిల్ వే గేట్ల ద్వారా 23 గేట్లు ఎత్తి 89,378 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. అలాగే విద్యుత్ ఉత్పత్తి కోసం 28,605 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 66 క్యూసెక్కుల నీరు నెట్టెంపాడు లిఫ్ట్ ద్వారా 750 క్యూసెక్కుల నీటిని బీమా లెఫ్ట్ వన్ ద్వారా 650 క్యూసెక్కుల నీటిని కోయిల్ సాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కుల నీటిని ఎడమ కాలువ ద్వారా 1080 కుడి కాలువ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని ఆర్డీఎస్ లింకు కెనాల్ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని సమాంతర కాలువ ద్వారా 700 క్యూసెక్కుల నీటిని బీమా లిఫ్టు 2 ద్వారా 750 క్యూసెక్కుల నీటిని మొత్తం 1,21,994 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు

# మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం మహిళలను కోటీశ్వరులను చేస్తాం

**- ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి**





**కోయిల్‌కొండ మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం మహిళా సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మహిళలను ఆదుకోవడం జరిగిందని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రం సమీపంలో ఉన్న శ్రీవీరభద్రస్వామి టెంపుల్ దగ్గర ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల విజయోత్సవాలలో ఎమ్మెల్యేపాల్గొని మాట్లాడారు, 828మహిళా సంఘాల సభ్యులకు 94 లక్షల 64వేలు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. బ్యాంకు ద్వారా 61 సంఘాలకు 5 కోట్ల రూరుణాలు పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా ప్రమాదవశాత్తు మరణించిన మహిళా సంఘాల సభ్యుల కుటుంబ సభ్యులకు పది లక్షల చొప్పున 5మంది కి 36లక్షల49వేల రూపాయల చెక్కుల పంపిణీ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఇందిరా మహిళా శక్తిసంబరాలు కోయిల్‌కొండలో వైభవంగా జరిగాయి. ఇందిరా మహిళా శక్తి సంబరాలలో, విజయోత్సవాలలో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే తో పాటు కలెక్టర్ విజయేంద్ర బోయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తా హశీల్దార్ రాజ గణేష్, ఎంపీడీవో కాళప్ప, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు విక్రంతేజ్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యపాల్ రెడ్డి ,మాజీ సింగిల్ విండో చైర్మన్ నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్ ,బండి నాగరాజు,గోవర్ధన్ రెడ్డి, రాము నాయక్, రామస్వామి ,రవి నాయక్ ,శివారెడ్డి, సురేందర్ రెడ్డి, అఖిల్ నాయక్ ,రవి యాదవ్, వై రాజు గౌడ్ ,రాజు కిట్టు, కమ్మరి నరేష్, పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

ఆదివారం
20 జులై 2025

## పరారీలో ఉన్న పలువురిని వెంటనే అదుపుకుని తీసుకోవాలి

### - తనపై హత్యాయత్నానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి
### - బాధితుడు బాలు నాయక్



**బాలానగర్, మేజర్‌న్యూస్:** ఇటీవల తనపై ఇన్నోవా వాహనంలో గుర్తు తెలియని దుండగులు వచ్చి తనను హత్య చేయాలని చూశారని, తాను తృటిలో తప్పించుకోవడం జరిగిందని, తనపై హత్యయత్నానికి పాల్పడిన సేవాలాల్ శ్రీను మరియు ఆయన గ్యాంగ్‌లో పరారీలో ఉన్న కొంతమందిని అదుపులో తీసుకొని కఠినంగా శిక్షించాలని హత్యాయత్న బాధితుడు బాలు నాయక్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఈ మేరకు బాలానగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంతమంది సహకారంతో సేవలాల్ శ్రీను రెచ్చిపోతున్నారని, బిజెపి పార్టీకి సేవాలాల్ మాయని మచ్చగా మారారని ? ఆరోపించారు. సేవాలాల్ శ్రీను నాయక్‌ను బిజెపి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రమేష్‌నాయక్ కూడా బిజెపి పార్టీలో ఉన్నారని,! అతనిపైన కూడా పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. తనపై హత్యాయత్నం జరిగిన వెంటనే స్పందించిన స్థానిక ఎస్సై లెనిన్ గౌడ్, సిఐ నాగార్జున గౌడ్, డిఎస్పి వెంకటేశ్వర్లు, ఎస్పీ జానకి పోలీసు శాఖకు బాలు నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరారీలో ఉన్న మిగతా నిందితులను పట్టుకుని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## అక్రమ మద్యం ప్యాకెట్ల పట్టివేత




**మాగనూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఉజ్జెల్లి గ్రామంలో శనివారం ఎక్సైజ్ పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా ఉజ్జెల్లి గ్రామానికి చెందిన సాకలి భీమేష్ తండ్రి నర్సిములు శనివారం తన ఇంటిలో కర్ణాటకరాష్ట్రానికి సంబంధించిన 15 టేట్రా అక్రమ మద్యం ప్యాకెట్లు నిల్వ ఉండడంతో వాటిని ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకొని ఎక్సైజ్ ఆక్ట్ 1968 ప్రకారం సాకల్ భీమేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. కర్ణాటక ఇతర ప్రాంతాల నుండి మద్యం, గంజాయి, మత్తు పదార్థాలు, అక్రమంగా తరలించినట్ల యితే వారు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుం దని వారు హెచ్చరించారు. ఈ తనిఖీలో ఎక్సైజ్ సీఐ బి. అనంతయ్య, ఎక్సైజ్ ఎస్సై శిరీష, సురేష్, కృష్ణ వేణి,నరేష్,గౌషియా ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు పై అవగాహన




**కోడేరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నర్సాయిపల్లి గ్రామంలో గల రైతు వేదికలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జ్ ఉపనిషద్వాని ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం కల్పించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అవగాహన లేకపోవడంతో నేటి సమాజంలో ప్రజలు ఎన్నో ఒడిదుడుకులకు గురవుతూ తెలియని సమస్యల్లో ఇరుక్కుపోవాల్సిన దుస్థితి నెలకొంటుందని అన్నారు. గ్రామాల్లో అప్పుడప్పుడు నిర్వహించే న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రజలు పాల్గొనాలని, అదేవిధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాల్లో భాగంగా పోలీసులు నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు కూడా ప్రజలు హాజరై చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ మోహన్ రావు, కోడేరు ఎస్ఐ జగదీశ్వర్ తదితరులు ఉన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే అభివృద్ధి సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)



డబుల్ బెడ్ రూమ్ అంటూ ఒక్క ఇల్లు కూడా ఇవ్వలే దని, తాము నియోజకవ ర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను 175 కోట్లతో పార్టీలకు అతీతంగా, ఎక్క డా అవినీతికి తావు లేకుం డా నిర్మించి ఇస్తున్నామ న్నారు. మక్తల్ నియోజకవర్గంలో 12 వేల ఇందిరమ్మ ఇండ్లు అవసరమని, కానీ మొదటి విడతగా 3500 ఇస్తూ, 8 ట్రిప్పుల ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మహిళలను వంటింటి కుందేళ్లుగా చేయాలనుకున్నదని, కానీ తమ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పం తీసుకున్నదని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బాగుంటే ఊరు, కుటుంబాలు, గ్రామాలు బాగుంటాయన్నారు. తమ పిల్లలకు మంచి చదువులు చెప్పించేందుకు తల్లులు తాపత్రయ పడతారని, అందుకే 200 కోట్లతో 24 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మక్తల్ లో నిర్మిస్తామన్నారు. ఇందిరా మహిళా క్యాంటీన్ ల పేరుతో మహిళా సంఘాల ద్వారా క్యాంటీన్ లను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం 2845 మహిళా సంఘాలకు 2023-24 మరియు 2024-25 సంవత్సరంలో వడ్డీలేని 8,28,31,000/- రుణాలను అందించిందని మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇంద్రమహిళా శక్తి పేరిట 119 నియోజకవర్గాలలో సంబరాలు చేస్తున్నారని, ఇప్పుడు మక్తల్ లో ఇంత ఘనంగా సంబరాలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. మహిళా శక్తి లో భాగంగా జిల్లా కేంద్రంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశామని, త్వరలో జిల్లాలోని అన్ని మండలాలలో పెట్రోల్‌బంక్‌ల ఏర్పాటుకు చేసేందుకు మంత్రి సూచించినట్లు ఆమె తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే జిల్లా కూడా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. అనంతరం ఆత్మకూర్, మక్తల్ మండలాల మహిళా సమాఖ్య సంఘాలకు ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ ల కోసం 6,00,00,000/-(ఆరుకోట్ల రూపాయలు) చెక్కును కలెక్టర్‌తో కలిసి అందజేశారు. ప్రమాద భీమా చెక్కులను, మినీ గోదాముల చెక్కులను, లోన్‌భీమా చెక్కులను మహిళా సమాఖ్య సంఘాలకు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ మొగులప్ప, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, కార్యదర్శి, కోశాధికారి, జిల్లాలోనీ అన్ని మండల సమాఖ్యల అధ్యక్ష కార్యదర్శులు,డిపిఎం,సిసిలు, మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్థీవదేహానికి నివాళులు అర్పించి, ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సిడిసి ఛైర్మన్ చెన్నకేశవరెడ్డి



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట పట్టణ కేంద్రంలోని 6వ వార్డుకు చెందిన ఎరుకలి బాలస్వా మి అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న కొత్తకోట పట్టణ మాజీ సర్పంచ్, ఉమ్మడి పాలమూరు జిల్లా సిడిసి మాజీ ఛైర్మన్, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు భీసం చేన్నకేశవరెడ్డి పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల సమర్పించి నివాళు లు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట పట్టణ పదకొండవ వార్డు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంచార్జి నారమాన్ అయ్యన్న , మాజీ కౌన్సిలర్ తిరుపతయ్య, యువ నాయకులు రవి,ఎరుకలి కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## భూ తగాదాల్లో దాడి

**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం సల్కార్ పేట్ గ్రామానికి చెందిన అవంగపురం లక్ష్మీదేవి ని పాత భూమి వివాదాలు మనసులో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన అవంగపురం గోపాల్ రెడ్డి,రంగారెడ్డిలు లక్ష్మీదేవి అనే మహిళను కట్టెలతో, చేతులతో కొట్టి, బూతులు తిట్టి ఆమానపరిచిన ఘటన సల్కర్ పేట్ గ్రామంలో చోటు చేసుకున్నది. బాధితురాలు లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

### - ప్రాథమిక ఆరోగ్య వైద్యురాలు శిరీష



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శిరీష తెలిపారు.శనివారం మండల కేంద్రంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే రోగాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.ప్రభుత్వ పాఠశాలలు, ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు దరి చేరవని ఆమె తెలిపారు.విద్యార్థులు భోజనం చేసేముందు తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు.నీటి నిల్వ ఉన్నచోట పెట్రోల్, కిరోసిన్, చల్లితే దోమల ఉత్పత్తిని నాశనం చేయవచ్చన్నారు.వేడి చేసిన నీటిని, ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలన్నారు.ఎవరైనా అనారోగ్యాల పాలైతే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో పి హెచ్ ఎన్ శోభ రాణి, ఏఎన్ఎం పద్మావతి ,పాఠశాల ఉపాధ్యాయులు ,ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల ఉల్లంఘన

### - అహింస అవినీతికి వ్యతిరేకంగా పోరాడుదాం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శీనయ్య



**గద్వాల్ ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో నేషనల్ యూనియన్ రైట్స్ కౌన్సిల్ గద్వాల్ పట్టణంలోని స్మృతి వనములో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శీనయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మానవ హక్కులను ఉల్లంఘించి అహింస అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని వారు సూచించారు అందులో భాగంగానే జోగులాంబ గద్వాల్ జిల్లా కమిటీ ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. జోగులాంబ జిల్లా అధ్యక్షులుగా ఏ.చిన్న కేసన్న,వైస్ ప్రెసిడెంట్ గా పి.దేవరాజు, ప్రధాన కార్యదర్శిగా జి ఆశన్న, సహాయ కార్యదర్శిగా రామ్ ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా ఎం సురేష్ బాబు లను నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## మానవత్వ హృదయంతో - స్పందించి ఆర్థిక సహాయం : ఎస్సై నందికర్



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామానికి చెందిన వృద్ధాప దంపతులు కర్రెన్న సవారమ్మ,వారి మనవరాలు విద్యార్థిని శృతి అనారోగ్య కారణంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సందర్భాన్ని ఆశావర్కర్ ఎస్.కాంతమ్మ, జర్నలిస్ట్ ఎస్.తిరుమలేష్ ద్వారా తెలుసుకున్న మల్దకల్ ఎస్ఐ.నంధీకర్ శనివారం బిజ్వారం గ్రామంలో కర్రెన్న, సవారమ్మ నివాసానికి చేరుకొని మానవత్వంతో స్పందించి నెల రోజులపాటు అవసరమయ్యే నిత్యవసర సరుకులను అందించి వీరి ఆస్పత్రుల ఖర్చుల నిమిత్తమై 10 వేల రూపాయలను నేరుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ.నంధీకర్ మాట్లాడుతూ కర్రెన్న, సవారమ్మ దంపతులు వారి మనవరాలు శృతి అనారోగ్యం, ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకొని నా వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశామని అన్నారు.సమాజంలో ఇలాంటి నిరుపేదరికంలో ఉన్నవారికి మన వంతుగా సహాయం అందిస్తే మనోధైర్యంతో పాటు గొప్ప భరోసా ఇచ్చిన వాళ్ళం అవుతామని అన్నారు.

సూర్య
www.suryaa.com



## చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్



**వెల్దండ మేజర్‌న్యూస్:** చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని. కాంగ్రెస్ యువ నాయకులు లచ్చి రామ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గానుగట్టు తండాలో ప్రభుత్వ పాఠశాలలో నీ విద్యార్థులకు నోటు పుస్తకాలను. కాంగ్రెస్ నాయకులు లచ్చిరామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రజనీకాంత్. పంచాయతీ కార్యదర్శి. మాధవి. నాయకులు. చిన్న నాయక్. లక్పతి నాయక్. రాజు నాయక్. బాలు నాయక్. వెంకటయ్య నాయక్. రాము నాయక్. లచ్చిరాం నాయక్. తాండవాసులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**వెల్దండ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి వీరబ్రహ్మేంద్ర ఆలయం వరకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో శనివారం మాజీసర్పంచ్ భూపతి రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారంతో అన్ని విధాల కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మిరియాల పద్మ. రాజయ్య. అన్నదానం కృష్ణయ్య. పురుషోత్తమాచారి. జంగా చారి. జగన్ చారి. భరత్ గౌడ్. శంకర్ నాయక్. కుదురం నాయక్. ప్రవీణ్ రెడ్డి. శ్రీను. ఆలయ పూజారి. రాఘవేందర్ శర్మ కమల తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం తనిఖీలు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని బెక్కర, ముకురాల, వేపూరు గ్రామపంచాయతీలను శనివారం నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ రికార్డులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు, స్వయం సహాయక సంఘాల పనితీరు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగము చేపట్టిన సిసి రోడ్ల తదితర పనుల పనితీరును పరిశీలించారు, టీం మెంబెర్లు బాల మురళి, రాధికను శాలువతో సత్కరించారు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట్రాములు, పంచాయతీ కార్యదర్శులు నరేందర్, దీపా, లింగమయ్య, తిరుపతయ్య, మండల స్థాయి అధికారులు, ఏపిఎం సైదులు, ఏపీవో రాజు, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన సి.పి.ఎం బృందం



**కోడేరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు లేక విద్యార్థుల సమస్యలకు ప్రస్తుత పాలకులు కారకులు అయ్యారు అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి నరసింహ అన్నారు. గత ప్రభుత్వ%శీ% పెట్టిన పథకాలను పెండింగ్లో పెట్టి కొత్త పథకాల పేరుతో ప్రభుత్వ పాఠశాల్లో మౌలిక సదుపాయాలకు అంతరాయం కలిగించడంతో పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యకు దూరమవు తున్నారని సిపిఎం బృందం గుర్తించటం జరిగింది. అలాగే మండల కేంద్రంలోనీ మోడల్ స్కూల్ ను సందర్శించగా అక్కడ వంటగది లేకపోవడంతో వంట గదులు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రతి స్కూల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు, పేద విద్యార్థులకు న్యాయం జరిగేదాకా ఉపాధ్యాయ సిబ్బందికి సిపిఎం పార్టీ తోడ్పాటు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి.రవి, మండల కమిటీ సభ్యులు కే.వెంకటయ్య, సీనియర్ నాయకులు డి.శివయ్య, పి.వల్లి, డివైఎఫ్ఐ నాయకులు ఎం.చంద్రశేఖర్, ఎం.రాము,ఎస్ఎఫ్ఐ నాయకులు వి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్య రక్ష



**బిజినపల్లి మేజర్ న్యూస్:** వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతనే ఆరోగ్యానికి రక్షా అని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కార్యకర్త గోవర్ధన్ సూచించారు శనివారం మండలంపరిధిలోనిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గాయత్రి ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు హ్యాండ్ వాషింగ్ డిమానిస్ట్రేషన్ (చేతులు కడుగు విధానం గురించి) పాలెం ఆరోగ్య కార్యకర్త కూన గోవర్ధన్ ఈరోజు ప్రార్థనా సమయంలో వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటిస్తే కాలానుగున వ్యాధులు ఇతర వ్యాధులు వ్యాపించకుండా ఆరోగ్యంగా జీవించవచ్చని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు రోజు స్నానం చేయకుంటే మురికి చెమట వల్ల చర్మ సంబంధమైన వ్యాధులే కాకుండా ఇతర జబ్బులు వ్యాపిస్తాయని తెలిపారు ప్రతిరోజుఉదయం సాయంత్రం స్నానం చేయడము అదేవిధంగా ఉతికి ఆరబెట్టిన దుస్తులుధరించాలని సూచించారు వారానికి ఒకసారి చేతి గోళ్లను కత్తిరించుకోవాలని మరియు ఉదయం లేవగానే రాత్రి పడుకునే ముందు రెండు పూటల పేస్టుతో పళ్ళను శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఏఎన్ఎం గజవర్ధనమ్మ మాట్లాడుతూ చేతుల పరిశుభ్రత భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత ప్రతి ఒక్కరూ ఆరోగ్య సిబ్బంది సూచించిన విధంగా చేతులు శుభ్రపరచుకొని భోజనం చేయాలని తెలియజేశారు ప్రతిరోజు ప్రతిసారి చేతులు శుభ్రంగా కడుక్కొని తినడం వల్ల టైఫాయిడ్ కలరా అతిసార జులుబు బారిన పడకుండా మనలను మనము కాపాడుకోవచ్చని సూచించారు ఆహారము కలుషితమైతే పలు రకాల జబ్బులు వస్తాయని కాబట్టి వంటగది వంట పాత్రలు తాజా కూరగాయలు రక్షిత మంచినీరు తో శుభ్రం చేసుకోవాలని సూచించారు ముఖ్యంగా వర్షాకాలంలో అప్పుడే వండిన వేడివేడి ఆహార పదార్థాలను భుజించాలని సూచించారు వ్యక్తిగత పరిశుభ్రత కాకుండా ఇంటి మరియు బడిలోని పరిసరాలను పరిశుభ్రతను విద్యార్థులు పాటించాలన్నారు. కేకులు మైదా సంబంధిత పదార్థాలు కూల్ డ్రింక్స్ ప్యాకెట్లు లో లభించే ఆహారము చిరుతెండ్లు వినియోగం తగ్గించాలని సూచించారు తాజా పండ్లు ఉడికించిన గుడ్లు కూరగాయలు వేడివేడి భోజనము తగినంత మంచినీరు నిత్యం ఎనిమిది గంటలు నిద్రపోవడం వల్ల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఫీ ఉపాధ్యాయులు శివకుమార్ తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# కస్తూరిబా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీలకు కనీస మూల వేతనం ఇవ్వాలి

**- తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్**



**పెద్దకొత్తపల్లి. మేజర్‌న్యూస్:** టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పెద్దకొత్తపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం కస్తూరిబా గాంధీ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కనీసం మూల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాఠశాల పనివేళలను మార్చాలన్నారు. కేర్ టేకర్లను నియమించి ఉద్యోగులపై ఒత్తిడి తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీఈటీలు గా పనిచేస్తున్న ఉద్యోగులకు పదోన్నతి ద్వారా ఫిజికల్ డైరెక్టర్ గా నియమించాలని పేర్కొన్నారు. ఉద్యోగులుగా పనిచేస్తున్న ప్రభుత్వం అందించే అలవెన్స్‌లు పిఆర్‌సి, డిఎ ఉద్యోగులకు అందడం లేదని ప్రభుత్వం గమనించి తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలన్నారు. టీఎస్ యుటిఎఫ్ ఉద్యోగుల హక్కులకోసం నిరంతరం పాటుపడుతుం దన్నారు. మండలంలోని ఉపాధ్యాయులు గమనించాలని కోరారు. సభ్యత్వ నమోదులో ఉత్సాహంగా పాల్గొని జిల్లాలోని అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయాలని కోరారు. ప్రతి ఉపాధ్యాయుడు సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. మండల బాధ్యులు అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయించాలని, సంఘం అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు %వీ%. రమాదేవి, జిల్లా కార్యదర్శి %ూ%. మహేష్ బాబు, జిల్లా కార్యదర్శి %చీ%. చంద్రశేఖర్, మండల అధ్యక్షులు %వీఎ%. గౌస్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి %ణ%. మల్లయ్య, ఉపాధ్యక్షురాలు %ఖ%. సువర్ణ, కోశాధికారి %ఎ%. లక్ష్మీపతి, గౌరవ అధ్యక్షులు %వా%. ఆంజనేయులు, సీనియర్ నాయకులు %ూా%. మోతీరాం, నందీశ్వరయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్స్‌ను అభివృద్ధి చేయాలి

- సీజనల్ వ్యాధులను నివారించాలి
- అల్లంపూర్ చౌరస్తా లో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తేవాలి
- పివైఎల్, జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ, కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, బీరెల్లి దానయ్య మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైందని, సీజనల్ వ్యాధులు ప్రబలి గ్రామాలు దళిత వాడల ప్రజలు తీవ్ర విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా ,రోగాలతో పేద ప్రజలు గోస పడుతున్నారనీ అన్నారు ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక సదుపాయాలు లేవని. ఖాళీగా ఉన్న డాక్టర్స్ సిబ్బంది పోస్టులు భర్తీ చేయడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. టెండర్ల ప్రభుత్వ ఆస్పత్రులలో కనీస సౌకర్యం లేకపోవడంతో ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయిస్తే విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో రోగులకు అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించాలని గుండె ,బ్రెయిన్, లివర్, కిడ్నీ, లంగ్స్ లాంటి తదితర జబ్బులకు వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో సరైన వైద్యం అందగా సాధారణ ప్రజలు సైతం ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయిస్తే విచ్చలవిడిగా డబ్బులు దండుకుంటున్నారని, స్కానింగ్ సెంటర్లు, డయాగ్నొస్టిక్ సెంటర్స్ విచ్చలవిడి దోపిడీకి పాల్పడుతున్నాయని, వీటిని నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాకాలం రావడంతో విష సర్పాలు సంచరిస్తాయని, పాము కాటుకు, కుక్క కాటుకు గురైన వారికి తక్షణమే వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, జిల్లా వైద్యశాలలో ఖాళీగా ఉన్న డాక్టర్స్, నర్సు, తదితర సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని, అల్లంపూర్ చౌరస్తా లో ఉన్న 100 పడకల హాస్పిటల్ ను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు. జమ్మిచెడు కార్తీక్, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి. హరీష్, గంజిపేట కోళ్ల అంజి, రంగస్వామి పగుల్ రాజ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బోనాల పండుగ సంబరాలు



**ధరూర్ మేజర్‌న్యూస్:** నీలహళ్లి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతురాజు వేషంతో విద్యార్థి అందరినీ ఆకట్టుకున్నాడు. బోనాల పండుగ తెలంగాణలో హిందువులు ప్రత్యేక పండుగగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జూలై ఆషాడ మాసంలో నిర్వహించే బోనాలకు ఎంతో ప్రత్యేకత ఉంది. ఆ ప్రత్యేకతను విద్యార్థులకు వివరిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలసి బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. అమ్మవారి పాటలతో పాఠశాల పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులతో కలిసి బోనాల పండుగ జరుపుకోవడం తమకెంతో సంతోషంగా ఉందని దాంతో పాటుగా పండుగ విశిష్టత ను విద్యార్థులకు తెలియజేశామని అన్నారు.

## ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### - కేటిదొడ్డి మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు గాజుల కృష్ణారెడ్డి



**కేటిదొడ్డి మేజర్‌న్యూస్:** మండలవరిధిలోని వివిధ గ్రామంలో అసలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందడం లేదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు గాజుల కృష్ణారెడ్డి ఆరోపించారు. గ్రామసభలు పెట్టి లబ్ధిదారులను ఎన్నుకోవడం లేదని ఇష్టాను రీతిగా ఇండ్లను కేటాయిస్తున్నారని తెలిపారు. గ్రామంలో చాలామంది పేద ప్రజలకు సరైన ఇల్లు లేక అవస్థలు పడుతున్న అవి ఏవి కనిపించడం లేదన్నారు. కొండాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పేద ప్రజల ఇండ్లను సందర్శించారు. ఇల్లు లేని పేద ప్రజలు తమ సమస్య చెపుతుంటే కడుపు తరుక్కపోతుందని నిజమైన లబ్ధిదారులని వదిలిపెట్టి అనార్హులు కి కేటాయించడం ఎంతవరకు న్యాయమని మండిపడ్డారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్ల జాబితా పై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, వాగుల తాయిరెడ్డి, సుధాకర్, రవి, వెంకటేష్, ఐజ తాయిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రమదానం



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్-ఎస్ వాలంటీర్స్ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. ప్రభుత్వ కళాశాల చుట్టుప్రక్కల మరియు ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.వీరన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. కృష్ణ ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.వీరేశం మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల బారులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఇటీవల కురిసిన వర్షాలకు మండల పరిధిలోని రైతులు మొక్కజొన్న,పత్తి పంటలకు అవసరమగు యూరియా కొరకు మండల కేంద్రంలోని మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దగ్గర శనివారం రైతులు నిరీక్షణ చేస్తూ బారులు తీరారు. ఈ విషయంపై సింగిల్ విండో కార్యదర్శి హన్మంతును వివరణ కోరగా,ఒక్క రైతుకు రెండు బస్తాల చొప్పున,బస్తాకు రూ.267ధరకు చెల్లిస్తున్నామని,శనివారం 600 యూరియా బస్తాలను రైతులకు అందించామని,ఆదివారం మరో 450యూరియా బస్తాలను అందిస్తామని అన్నారు. బయట ఎరువుల దుకాణాలలో యూరియా బస్తాను రూ.350 ధరకు ఇస్తున్నారని రైతులు వాపోతున్నారు.

# కీలకమైన సిపిఐ జిల్లా మహాభకు తరలి రావాలి : నేతలు




**వనపర్తిటౌన్ మేజర్‌న్యూస్:** కీలకమైన సిపిఐ జిల్లా మహాసభలు జూలై 23 24 తేదీల్లో వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలో జరుగుతాయని జిల్లా నలుమూలల నుంచి నేతలు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటిసి జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీరామ్, పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ కోరారు. శనివారం వనపర్తి సిపిఐ ఆఫీసులో జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేసిన అనంతరం పట్టణ కార్యదర్శి రమేష్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నేతల సమావేశంలో మాట్లాడారు. 11 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రైతు ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామని మోసం చేసిందన్నారు.దేశంలో పేదలు పెద్ద సంఖ్యలో ఆకలితో మగ్గుతుండగా దేశ సంపదను సంపన్నులకు దోచిపెట్టే విధానాలను బిజెపి అంతరిస్తుందన్నారు. కార్మికులు కర్షకులు రైతులు ఉద్యోగులు నిరుద్యోగుల సమస్యలేని పరిష్కారం కాలేదు అన్నారు. ఆర్ గ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రుణమాఫీ రైతు భరోసా తదితర పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పాలమూరు రంగారెడ్డి భీమా కేఎల్ఐ నెట్టెంపాడు కోయిల్‌సాగర్ తదితర ప్రాజెక్టులు పూర్తి కాలేదని, పలు సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వాటిని సాధించేందుకు పోరాట రూపాలను మహాసభలో నిర్ణయించడం జరుగుతుందన్నారు. మహాసభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం సాంబశివరావు వస్తున్నారని జిల్లా నేతలు కార్యకర్తలు ప్రజలు సానుభూతి పరులు శ్రేయోభిలాషులు జిల్లా నల్గొండ నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్మిక సభ్యులు కళావతమ్మ, సిపిఐ పట్టణ సహకార దర్శి గోపాలకృష్ణ, మాజీ సహాయ కార్యదర్శి ఎర్రకురుమన్న ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు కృష్ణవేణి, లక్ష్మీనారాయణ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియ పై అవగాహన కలిగి ఉండాలి

### - ఎంఈఓ సురేష్



**మల్దకల్ మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్. నందు విద్యార్థులచే నమూనా ఎన్నికల నిర్వహణను చేపట్టడం జరిగింది. ఈ ప్రక్రియలో భాగంగా తరగతి పాఠశాల నాయకులను ప్రజాస్వామ్య పద్ధతిలో బ్యాలెట్ ఓటింగ్ ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల ప్రక్రియ తీరును మల్దకల్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నందికర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై నందికర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ పై ఇప్పటినుంచి అవగాహన కలిగి ఉండడం చాలా మంచి పరిణామం అని ఈ ఎన్నికలలో పాల్గొన్న అభ్యర్థులకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థపై ఒక అవగాహన ఏర్పడుతుందని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కొరకు మాత్రమే ఈ నమూనా ఎన్నికలను నిర్వహించడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తరగతి, పాఠశాల లీడర్స్‌గాఎంపికైనటువంటి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ఉద్యోగ చట్టసభలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

- బీసీలపై దాడులు అరికట్టడానికి రక్షణ చట్టం తీసుకురావాలి
- తీన్మార్ మల్లన్న పై దాడిని ముక్తకంఠంతో ఖండించిన బిసి కుల సంఘాల ప్రతినిధులు
- కొత్తకోట క్యూఆర్ ఫంక్షన్ హాల్ దేవరకద్ర నియోజకవర్గస్థాయి బీసీ కులాల ఐక్యవేదిక రౌండ్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు




**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో గౌనికాడి రాములు యాదవ్ అధ్యక్షతన క్యూఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన దేవరకద్ర నియోజకవర్గస్థాయి బీసీ కుల సంఘాల ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా విజయ్ కుమార్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రిటైర్డ్ విద్యాశాఖ అధికారి మరియు వేణుగోపాల్ మాజీ జడ్పిటిసి చిన్నచింత కుంట, రాజేష్ గౌడ్ మాజీ జెడ్పిటిసి భూత్పుర్ మండలం విశిష్ట అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన తరువాతే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని,అమలు కాని హామీలు, ఆర్డినెన్స్‌ల పేరుతో ప్రజలను మోసం చేయాలని చూస్తే తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమం చేపడతామని, తమిళనాడు తరహాలో మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించి అమలు కావాలంటే ఈ అంశాన్ని రాజ్యాంగం 9వ షెడ్యూల్‌లో చేర్చేలా పార్లమెంటు ద్వారా చట్టం రూపొందించేందుకు కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలని,స్థానిక సంస్థలలో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ సవరణ చేయకుండా శాసనసభలో మరియు పార్లమెంటులో ఎలాంటి చర్చ చేయకుండా బిల్లు పెట్టకుండా కేవలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరగదని 42 శాతం రిజర్వేషన్ విద్యా ఉద్యోగ రంగాలతో పాటుగా చట్టసభలలో రిజర్వేషన్ పార్లమెంట్ ద్వారా చట్టం చేసినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న బీసీ ప్రతినిధులు ముక్తకంఠంతో ప్రతిఘటించారు. బీసీలకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోతుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై రాష్ట్రంలో జరిగినటువంటి దాడిని తీవ్రస్థాయిలో బిసి సమాజం వ్యతిరేకిస్తుందని ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా బీసీలకు రక్షణ చట్టం తేవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెంకటన్న గౌడ్ యాదగిరి మాజీ వార్డు సభ్యులు, తిరుపతయ్య వాల్మీకి మూసాపేట మండల బీజేపీ అధ్యక్షులు, సిటీకేబుల్ బాలు బిజెపి ప్రధాన కార్యదర్శి కొత్తకోట సురేష్ గౌడ్ కార్యదర్శి కొత్త గంగాధర్ దేవరకద్ర గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్ ముదిరాజ్ లాల్కోట రవి రాజేందర్ ఘటన మూర్తి కిషన్ నాయక్ టీడీపీ రమేష్ చారీ రామచంద్రయ్య డోల్లు మన్యం సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్, బి సి ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య యాదవ్,శేఖర్ నాయుడు, వెంకటేష్, రామకృష్ణ వడ్డెర సంఘం జిల్లా నాయకులు అజ్జకొల్లు, బుచ్చన్న మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్ ఉషన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన సహాయకులను నియమించాలి

### - తపస్ సభ్యత్వ అభియాన్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి



**ధన్వాడ మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుల కొరతగా ఉన్న పాఠశాలలో వెంటనే బోధన సహాయకులను నియమించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణారెడ్డి కోరారు. నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా తపస్ పని చేస్తుందని ఆయన అన్నారు. ధన్వాడ మండలంలో జరిగిన సభ్యత్వ అభియాన్ కార్యక్రమానికి ఆయన హాజరై ఉపాధ్యాయులు ఉపాధ్యాయిని లకు సభ్యత్వం నమోదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించి మరియు పిఆర్‌సి ప్రకటించాలని, పెండింగ్ బిల్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. సభ్యత్వ అభియాన్‌లో భాగంగా కొండాపూర్, కిష్టాపూర్,గోటూర్ మండల కేంద్రంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి సభ్యత్వం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు సురేష్ బాబు, శేఖర్ గౌడ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రవి వర్మ, తిరుపతయ్య, అశోక్ కుమార్, సికిందర్, చిన్నరాయుడు మన్మధ్ పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ల పంపిణీ



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి మున్సిపల్ పరిధిలోని మాసాయి పల్లి,పోతిరెడ్డి పల్లి,నాగసన్ పల్లి,మాల్ రెడ్డి పల్లి,సంపల్లి గ్రామాల వార్డుల పరిధిలోని మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేసినట్లు పురపాలక కమిషనర్ నాగరాజు తెలిపారు.మహిళలు స్వయం ఉపాధి పొందడానికి ప్రభుత్వం చేయూత ఇస్తుందని అన్నారు.చేతి వృత్తుల వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం చేస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగులపల్లి శ్రీనివాస్,కృష్ణ మూర్తి,ఇద్రిస్,బెజ్జు రాములు, రాజేష్, ఫిరోజ్, అసిఫ్, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



**కోస్గి మేజర్ న్యూస్:** జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు ముశ్రీఫా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలం తెలిపారు.శనివారం ముశ్రీఫా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పోటీలకు ఎన్నికైన విద్యార్థునిలు లక్ష్మీ, గీతాంజలి, కవిత, శ్వేతాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖరయ్య, ఫిజికల్ డైరెక్టర్ పుష్ప లత మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈనెల 13న జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చిన నలుగురు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎన్నికయ్యారని ఆయన తెలిపారు. జాతీయ పోటీలలో ఉత్తమ ప్రదర్శన చేసి, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను పలువురు అభినందించారు.

## జోరుగా పీఆర్టీయూ సభ్యత్వ నమోదు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో మండల పీఆర్టీయూ-టీఎస్ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతుంది. శనివారం మండలపరిధిలోని కొల్లూరు చుట్టుపక్కల గ్రామాలలో గల పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, పీఆర్టీయూ-టీఎస్ మండల అధ్యక్షులు యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్ ,సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణ సాగర్, శ్రీనివాస్ రెడ్డి మండల అసోసియేట్ అధ్యక్షులు, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సార్ వికలాంగులు వృద్ధులు గుర్తున్నారా...?

- ఎలక్షన్లో గెలిచితే పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చారు గెలిచాక మమ్మల్ని మరిచారు ఎందుకు ..?
- వృద్ధులకు 4000 వేలు వికలాంగులకు 6000 వేలు రూపాయలపింఛన్లు ఎప్పుడు ఇస్తారు..?
- పింఛన్లు పెంచుకుంటే కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో గవర్నమెంట్ పై పోరాటానికి సిద్ధాం..
- ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసిన వృద్ధులు వికలాంగులు



**మహమ్మదాబాద్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్లో గెలిచి గెలిస్తే వృద్ధులకు 4000 వేలు వికలాంగులకు 6000 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిన సీఎం గారు, నేడు గెలిచాక వృద్ధులను వికలాంగులను మరిచిపోయారు ఎందుకు, ఇచ్చిన మాటకు కట్టుబడి మాకు పింఛన్లు పెంచండి అంటున్నా వృద్ధులు, వికలాంగులు,శనివారం నాడు ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి జిల్లా ఇన్చార్జి బొర్ర బిక్షపతి మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బీచ్చ నాయక్, రాష్ట్ర నాయకులు దానకారి రవి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దానకారి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగులు వృద్ధుల పింఛన్లు పెంపుపై సమావేశం నిర్వహించారు, ఆదివారం నాడు మహబూబ్నగర్ జిల్లాలోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో వికలాంగుల వృద్ధుల పెన్షన్లు పెంపు సమావేశం నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ హాజరవుతారు కనుక వికలాంగుల వృద్ధులు ఈ సమావేశానికి రావలసిందిగా కోరారు,ఈ సందర్భంగా వికలాంగుల వృద్ధులు మాట్లాడుతూ, సీఎం ఎలక్షన్లో ఇచ్చిన మాటకు కట్టుబడి వృద్ధులకు వికలాంగులకు పింఛన్లు పెంచాలని అన్నారు, శక్తివంతమైన ఎటువంటి పనిచేయడానికి చేతకాని వ్యక్తులం,అంగట్లో అన్నీ ఉన్నా అధిక ధరలు కలిగిన వస్తువులన్నీ భగ్గు మంటున్నాయి,ఏమి కొనేటట్లు లేదు ఏమి తినేటట్లు లేదు, భార్యా పిల్లలు కలిగి ఉన్న మేము నెల మొత్తం పెన్షన్ తో మొత్తం పెన్షన్ తోనే కాలం వెలదీస్తున్నాం, పెన్షన్ తప్ప ఎటువంటి జీవనాధారం లేని వ్యక్తులం కాంగ్రెస్ పార్టీని గెలిపించండి పింఛన్లు పెంచుతామని అంటే మీకు ఓటు వేసి గెలిపించాం నేడు మీరు మమ్మల్ని మరచితిరి ఎలా,అంటూ సీఎంని ప్రశ్నిస్తున్న వృద్ధులు వికలాంగులు,చేయూత పెన్షన్స్ ద్వారా వికలాంగులకు 6000,వేలు వృద్ధులకు 4000,వేలు రూపాయలు ఇస్తా అంటిరి నేటికీ మీరు గెలిచి 18 నెలలవుతున్న చేయూత పింఛన్లు పెంచలేరు,ఎందుకు ఎలక్షన్ లో ఇచ్చిన మాటకు కట్టుబడి మాకు పింఛన్లు పెంచండి లేదంటే కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పింఛన్లు పెంచండి అంటూ గవర్నమెంట్ పై పోరాటానికి సిద్ధం, రాస్తారోకోలు,ధర్నాలు, అసెంబ్లీ ముట్టడిలు చేస్తాం, అంటూ, అల్టిమిట్టం జారీచేసిన వృద్ధులు వికలాంగులు, ఎలక్షన్లో ఇచ్చిన మాట కట్టుబడి వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు పెన్షన్లు పెంచి వారిని ఆదుకోవాలి,లేదంటే వికలాంగులు వృద్ధుల పక్షాన పెన్షన్లకై ప్రభుత్వంపై పోరాటం చేస్తామని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి జిల్లా ఇన్చార్జి బొర్ర బిక్షపతి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు దాన కారి సురేష్, జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు జయపాల్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ మండలాధ్యక్షుడు వేణు గౌడ్, అన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్ వెంకటయ్య ఎస్ రామయ్య ఏ మోనయ్యా, ఎల్లమ్మ, దస్తమ్మ, లక్ష్మి, దస్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేతన్న భరోసా పథకంపై అవగాహన



**అమరచింత, మేజర్ న్యూస్:** రైతులకు అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వల్లే చేనేత కార్మికులకు కూడా ప్రభుత్వం నేతన్న భరోసా పథకాన్ని ప్రవేశపెట్టిందని చేనేత, జౌళి శాఖ ఏడిఓ. ప్రియాంక అన్నారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని భక్త మార్కండేయ ఆలయ ఆవరణలో చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ చేనేత మగ్గంపై జియో ట్యాగ్ కలిగిన కార్మికులకు నేతన్న భరోసా పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇంతకుముందే పొదుపు (త్రిఫ్ట్ ఫండ్) పథకంలో నమోదైన కార్మికులకు ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన నేతన్న భరోసా పథకంలో దరఖాస్తులు చేసుకోవాలని ఈమె కోరారు. ఈ పథకంలో 18 సంవత్సరాలు నిండిన కార్మికులు కూడా అర్హులని తెలిపారు. మగ్గం నేసే కార్మికునికి 18 వేల రూపాయలు, సహాయకునికి 6 వేల రూపాయలు వేతన ప్రోత్సాహకం సంవత్సరానికి ప్రభుత్వం అందిస్తుందని కార్మికులకు సూచించారు. అమరచింత చేనేత సహకార సంఘం పరిధిలోని నేతన్నలందరూ ఈ పథకంలో చేరుటకు అర్హులని తెలిపారు. నేతన్న భరోసా పథకానికి ప్రభుత్వం ప్రత్యేకంగా వీవర్స్ లేబుల్ తో లోగోను ప్రభుత్వం తయారు చేసిందని తెలిపారు. చేనేత మగ్గం పై తయారు చేస్తున్న కార్మికులను గుర్తించుటకు లోగో రూపొందించబడిందని తెలిపారు. చేనేత వృత్తిలో పనిచేస్తున్న కార్మికులకు దరఖాస్తు చేసుకోవడానికి అందుబాటులో ఫామ్ ఏ, ఫామ్ బి అప్లికేషన్లు అందుబాటులో ఉన్నావని తెలిపారు. కార్మికులందరూ ఆ ఫారంలను నింపి రెండు ఫోటోలు, ఆధార్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్‌ను జత చేసి చేనేత,జౌళి శాఖ కార్యాలయ అధికారులకు సమర్పించాలని ప్రియాంక కోరారు. ఈ దరఖాస్తులను ఈ నెల 25 లోగా పంపాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అమరచింత చేనేత సహకార సంఘం అధ్యక్షుడు మహంకాల చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి క్యామ శ్రీనివాసులు, కోశాధికారి వగ్గు రామలింగం, చేనేత కార్మికులు దేవరకొండ లచ్చన్న, పారుపల్లి సత్యం, వెంకటేష్, రఘు, తిరుమల నరసింహ, మహేష్, శివ, నాగరాజు, సోములు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సదస్సు విజయవంతం చేయండి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 21వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావు భవన్ లో జరిగే వికలాంగుల చేయూత పెన్షన్దారుల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని కల్వకుర్తి ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి వర్షపాకుల శేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల చేయూత పెన్షన్ దారుల తాలూకా మండల స్థాయి సమావేశం నిర్వహించారు. మీ సమావేశానికి విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాల జంగయ్య, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల జిల్లా ఇన్చార్జి ఆడెపు నాగార్జున, మద్దిలేటి మాదిగ హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆసరా పెన్షన్ లు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 13వ తేదీన హైదరాబాదులో లక్షలాది మందితో నిర్వహించే వికలాంగుల చేయూత ఆసరా పెన్షన్ల మహా గర్జన సభను విజయవంతం చేయడానికి ఈనెల 21 వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా సదస్సు నిర్వహించడం జరిగిందని వర్షపాకుల శేఖర్ తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ విహెచ్ పి యస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు, ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని శేఖర్ కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా కో ఇన్చార్జి గూట విజయ్ మాదిగ, కరిగల్ల దశరథం మాదిగ, మైనార్టీ నాయకులు అబ్దుల్ సాజిద్, ఎం రవి, శ్రీధర్, యాదయ్య, తిరుపతిరెడ్డి, మల్లేష్, దేవదానం, రామస్వామి, పోలే లక్ష్మయ్య, వెంకటయ్య, రాత్లావత్ పాండు, తదితరులు ఉన్నారు.

## నూతన ఎంపీడీవోగా ఎస్ సాయి ప్రకాష్ బాధ్యతలు స్వీకరణ



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం నూతన ఎంపీడీవో గా ఎస్ సాయి ప్రకాష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాకను ఎంపీడీవో సిబ్బంది, సూపరిండెంట్ పెద్ద నరసన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాశ్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి, టైపిస్ట్ రెహమాన్, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సుస్వాగతం పలికారు. ఇక్కడ పని చేసిన ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం కు బదిలీ వెళ్లారు. ఆయన స్థానంలో నారాయణ పేట జిల్లా ధన్వాడ మండలం నుంచి బదిలీలలో భాగంగా మల్దకల్ మండలం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు విధులలో పారదర్శకంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య పనులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి అంటూ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకై బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేయిస్తూ చర్యలు చేపట్టాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మనమందరం వీధులలో అలసత్వం వహించకుండా సమయానికి కార్యాలయాలకు వెళ్లేలా చూసుకోవాలని ఎంపీడీవో ఎస్ సాయి ప్రకాష్ తెలిపారు.

## కార్యకర్తలే పార్టీకి బలం



**గండీడ్ మేజర్ న్యూస్:** కార్యకర్తలే పార్టీకి బలం అని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు నరసింహారావు అన్నారు. శనివారం అంచన్ పల్లి, కప్లాపూర్, రంగారెడ్డి పల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మొగులయ్య గౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, చెన్నారెడ్డి,లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి,కేశవులు,రాజు, వెంకటయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఫసల్ భీమా అమలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా యోజనను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో విమర్శించారు.కేంద్ర ప్రభు త్వం రైతుల కొరకు ప్రతిష్టాత్మ కంగా తీసుకువచ్చిన ఫసల్ భీమా యోజనతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది అన్నారు. అబద్ధపు హామీల తో అధి కారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయ లేదని,అన్నారు.రైతు భరోసా సైతం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మాత్రమే వేసిందని తర్వాత వేయదని అన్నా రు.కేంద్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా కిసాన్ సమ్మాన్ నిధి పేరిట ప్రతి సంవత్సరం 3విడుతలు రైతుల అక్కౌంట్ల లోకి డబ్బు లు వేస్తుందని అన్నారు. రైతు లకు ఇస్తామన్న 500 బోనస్ వెంటనే రైతులకు చెల్లించాల ని డిమాండ్ చేశారు.రైతుల పై చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో వెంటనే ఫసల్ భీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఈనెల 20న నూతన రేషన్ కార్డుల పంపిణీ

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 20న కల్వకుర్తి పట్టణంలోని సికెఆర్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు నూతన రేషన్ కార్డులు, స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరవుతారని తెలిపారు, పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు వికలాంగులు)లకు మధ్యాహ్న భోజనం అందక ఉపవాసం



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వికలాంగుల విద్య కోసం నైబర్ వుడ్ సెంటర్ ను మండల వికలాంగుల సమైక్యచే ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఇక్కడ చదువుకోడానికి వచ్చే ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లేక ఆకలితో అలమటిస్తున్నారు. విషయం తెలిసి సెంటర్ దగ్గర వెళ్లిన విలేకరులకు విద్యార్థులు చెప్పిన విషయాలు విని విస్తు పోయినంత పనైంది. విద్యార్థుల తల్లిదండ్రులు సెర్ప్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రభుత్వ నిధులు మంజూరు చేయడం లేదని తెలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. పునరావాస కేంద్రానికి వచ్చే విద్యార్థులు అత్యంత పేదవాళ్లు. టిఫిన్ బాక్స్ తెచ్చుకోకపోతే ఆరోజు ఉపవాసం ఉండాల్సిందే. మొదట్లో సిరిపు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందించేదని, ఇప్పుడు ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదని అధికారులు చెబుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు. ప్రతినిత్యం పాఠశాలకు 20 మంది విద్యార్థులు వస్తుంటారని కొంతమంది ఆకలితో అలమటించడం కళ్లారా చూస్తూ ఏమి చేయని పరిస్థితిలో ఉన్నామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వికలాంగుల విద్యార్థుల కోసం ప్రభుత్వం స్పందించి వెంటనే మధ్యాహ్న భోజనాన్ని అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెద్దలు స్పందించాలని కోరుతున్నారు.

## ఎన్నికలపై విధానం పై విద్యార్థులకు అవగాహన




**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మాదిరి ఎన్నికలు నిర్వహించారు.నో బ్యాక్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఐదు తరగతులను ఒక్కొక్క నియోజక వర్గంగా విభజించి ఎన్నికలు నిర్వహించారు. ప్రధాన మంత్రిగా కె.శిరీష్,ఇతర మంత్రులుగా జి.పూజిత,జి.శివాని, ఇ.గాయత్రి, జి.సాయికుమార్‌లు ఎన్నికయ్యారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రవికుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు, ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో మాదిరి ఎన్నికలు నిర్వహించా మన్నారు. ఓటు హక్కు వినియోగం, ఓటింగ్ ప్రక్రియ విధానంలో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలిచిన అభ్యర్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, జె.వెంకటయ్య, ఉపాధ్యాయులు బి.నర్సప్ప, వి.కళ్యాణి, ఎల్.మధుసూదన్, ఎం.జగదీష్ గౌడ్, పి.వెంకటేష్, ఎల్.అనిత, మల్లేష్, హన్మంతు, అక్తర్ హుస్సేన్, గోపికృష్ణ, శ్రీరాములు, శైలజ పాల్గొన్నారు.

## గోపాల్పేట గ్రామం పై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- బిసి పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**గోపాలపేట మేజర్ న్యూస్ :** అభివృద్ధికి నోచుకోని గోపాల్పేట గ్రామం పై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి కృషి చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కోరారు శనివారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్థానిక ప్రజలతో కలిసి మార్నింగ్ వాక్ చేపట్టారు బీసీ హాస్టల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బస్ స్టాండ్ గ్రంథాలయం ప్రాథమిక పాఠశాల టాని టాయ్స్ స్కూల్ సొంత జరిగే స్థలాన్ని మండల పరిషత్ కార్యాలయాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని వెంటనే రోడ్లు వేసి డ్రైనేజీ నిర్మించాలన్నారు ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థలో ఉన్నదని వాటి స్థానంలో కొత్త భవనం నిర్మించాలని తెలిపారు బీసీ వసతి గృహాలు అద్దె భవన్లో నడుస్తుందని శాశ్వత భవనం నిర్మించాలని తెలిపారు టైని టాయ్స్ పాఠశాలలో తొమ్మిదో తరగతి పదవ తరగతి విద్యార్థులను ఒకే గదిలో కూర్చోబెట్టి విద్యను బోధిస్తున్నారని విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కోరారు ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని కార్యాల ఆవరణలో ఉన్నటువంటి ఆధార్ సెంటర్ ప్రతిరోజు తెరవడం లేదని ప్రజలు రాజ్యాల యుగేందర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు బుద్ధారం గొల్లపల్లి రిజర్వాలకు త్వరితగతిని అనుమతులు తీసుకువచ్చి నిర్మాణం ప్రారంభించాలని అన్నారు లో విలీనమైన నర్సింగపల్లికి పోలీస్ స్టేషన్ పరిధి ఇంకా గోపాల్పేటలో ఉందని వనపర్తిలోకి మార్చాలని కోరారు షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న ఓ నాయకుని తీరుపై మండల ప్రజలు అధికారులు ఇబ్బంది పడుతున్నట్లు మా దృష్టికి తీసుకు వచ్చిందని దీనిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రైతు విభాగం అధ్యక్షుడు పాండురంగ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ ఉమ్మడి మండలాల కన్వీనర్ హనుమంతు కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్ మదనపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు కన్వీనర్ నరసింహ యాదవ్ శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్ ప్రధాన కార్యదర్శి రమేష్ రాజాల ఎల్ల గౌడ్ రవి సాగర్ ప్రసాద్ గాడు యశ్వంత్ రవి నాయుడు రాందాస్ నాయక్ తదలు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య భూముల రక్షణకు ప్రభుత్వాలు చొరవ చూపాలి

**- విహెచ్ పి రాష్ట్ర నాయకులు పీ.బాలస్వామి**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రాములవారి భూముల రక్షణకు రెండు తెలుగు ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని విశ్వహిందూ పరిషత్ విజ్ఞప్తి చేస్తోంది. రాముడి పేరుపై ఉన్న భూముల రక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేస్తుంది. ప్రస్తుతం రాములవారి గోశాల ప్రహరీ గోడ నిర్మాణానికి అడ్డంకులు తొలగించాలని, గోశాల నిర్మాణాన్ని అడ్డుకుంటున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది. ముఖ్యంగా 2018 నుంచి దేవాలయానికి చెల్లించాల్సిన కౌలు ( డ్యామేజింగ్ చార్జెస్ ) వెంటనే చెల్లించాలని విశ్వహిందూ పరిషత్ పేర్కొంది. పురుషోత్తపట్నం లోని రామయ్య భూములపై పూర్తి హక్కులు భద్రాద్రి దేవస్థానం కే చెందుతాయని విహెచ్పి స్పష్టం చేస్తోంది. ఇందుకు పాలకులు రాజకీయాలకు అతీతంగా స్పందించి, దేవాలయ భూములు కాపాడాలని సూచించింది. ఏది ఏమైనప్పటికీ భద్రాద్రి రాముల వారి అంగుళం భూమి కూడా వదులుకోవడానికి విశ్వహిందూ పరిషత్ సిద్ధంగా లేదని హెచ్చరించింది. దేవాలయం చుట్టూ ఫెన్సింగ్ వేసి, కబ్జాదారుల నుంచి దేవాలయ భూములకు రక్షణ కల్పించాలని తెలుగు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తుంది. భద్రాద్రి రామాలయం ఈవో పై దాడి జరిగి రోజులు గడుస్తున్నా కూడా పాలకులు పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేసింది. ఆలయ అధికారులపై దాడులు చేస్తే సహించేది లేదని విశ్వహిందూ పరిషత్ తేల్చి చెప్పింది. రాములవారి భూములను కాపాడేందుకు తమ సంస్థ భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తుందని విశ్వహిందూ పరిషత్ స్పష్టం చేసింది.

## 15వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లకు పార్టీ నేత శారదమ్మ



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలో 15వ వార్డులో శనివారం నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు 15 వార్డులో భూమి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శారదమ్మ,అహ్మద్, ఖదీర్, ప్రతిపటేల్, రవి, శ్రీను, సాదిక్, జహంగీర్ భాయ్, వార్డ్ ఆఫీసర్ షారుక్, భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థి ఉదారత : విద్యార్థులకు బ్యాగులు, బూట్లు పంపిణీ



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఉప్పునుంతల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డ పూర్వ విద్యార్థి మర్యాద రుక్మారెడ్డి తను స్థాపించిన మర్యాద ఫౌండేషన్ తరపున తను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు 70 వేల విలువచేసే 166 జతల బూట్లు, 70 స్కూల్ బ్యాగులను మర్యాద ఫౌండేషన్ తరపున మర్యాద కృష్ణారెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి, ఎంఈఓ చంద్రశేఖర్, కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, సింగల్ సింగల్ విండో డైరెక్టర్ ఆలూరు శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు మేడమోని భాస్కర్, రామచంద్రయ్య ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీత, రామచంద్ర రెడ్డి, లక్ష్మయ్య, జయప్రద విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు,యువకులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికి ధరకాస్తులు ఆహ్వానం
### - కళాశాల ప్రిన్సిపాల్ పి రాములు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండలం పరిధిలోనిపాలెం లో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) లో 2025-2026 విద్యాసంవత్సరానికి డిగ్రీ విద్యార్థులకు తరగతులు బోధించేందుకు అతిథి అధ్యాపక పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు,పొలిటికల్ సైన్స్, కామర్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ కంప్యూటర్ అప్లికేషన్స్ సబ్జెక్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 22 మంగళవారం వరకు కళాశాలలో సాయంత్రం 4 గంటల వరకు పూర్తి బయోడేటాతో సర్టిఫికెట్లు ఒక జత జిరాక్స్ ప్రతులను స్వయంగా అందజేయాలని తెలిపారు.పి.జి లో 55 శాతం పర్సెంటేజీ కలిగి ఉండి పి.హెచ్ డి,నెట్, సెట్తో పాటు బోధనా అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా మంగళ్ పాండే జయంతి




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో మంగళ్ పాండే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో పాకిస్థాన్ పై భారత సాధించిన ఆపరేషన్ సింధూర్ ర్యాలీని విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి సాధు మురళీధర్ రెడ్డి, పాఠశాల సమితి అధ్యక్షులు తలసాని లక్ష్మారెడ్డి, పాఠశాల సహకార్యదర్శి గుగ్గిళ్ళ శంకర్, విద్వత్ సమితి సభ్యులు రాజేంద్ర కుమార్, దామోదర్ రెడ్డి, సలహా సమితి సభ్యులు రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## హమ్మింగ్ బర్డ్స్ పాఠశాలలో గోరింటాకు కార్యక్రమం




**పాలమూరు మేజర్న్యూస్:** జిల్లా కేంద్రం లోని హమ్మింగ్ బర్డ్స్ పాఠశాలలో శనివారం గోరింటాకు, బోనాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ తేజోమయి మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయంలో భాగంగా ధరించే గోరింటాకు వల్ల కలిగే లాభాలు, ఆయా సందర్భంగా జరుపుకునే పండుగలు ఉత్సవాలపై విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గోరింటాకు పెట్టుకుంటే అందం, ఆరోగ్యం పొందుతామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్న్యూస్:** మదనాపురం మండలంకొన్నూరు గ్రామంలో దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితురాలు దొడ్డ మొగులమ్మకు రూపాయలు 52,000 లను కొన్నూరు కాంగ్రెస్ పార్టీ నాయకుల చేత అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొన్నూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అభిమన్య రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఏ శరత్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, సతీష్ రెడ్డి, వెంకటస్వామి, గోపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సత్యం, కొండన్న, కురుమన్న, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న నూతన ఎంపీడీవో



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ఆదిశిలా క్షేత్రం శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం మల్దకల్ మండలం నూతన ఎంపీడీవో ఎస్ సాయి ప్రకాష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓసత్య చంద్రారెడ్డి ఆయనకు స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రం బహుకరించారు. వీరి వెంట సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

## రూ2 లక్షల 50 వేలు ఎల్ఓసి మంజూరు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందినబోడొల్లా చిన్నయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం రెండు లక్షల 50 వేల రూపాయలు ఎల్ వో సి ఎమ్మెల్యే మెగా రెడ్డి మంజూరు చేయించారు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బోడొల్ల చిన్నయ్యకు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఈ విషయంపై కాంగ్రెస్ నాయకులు సత్య శీలా రెడ్డి శివన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి ఎల్ వో సి మంజూరు చేయించారు ఎల్ ఓ సి పత్రాన్ని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చిన్నయ్య భార్యకు ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్ అందజేశారు ఈ కార్యక్రమంలో కర్రెల బాలరాజు కొమిరె వెంకటేష్ తదితరులున్నారు.

## కేజీబీవీలో ఏఐఎంఎల్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

**కోడేరు, మేజర్న్యూస్:** మండలకేంద్రంలోని కేజీబీవీ కళాశాలలో ఏఐఎంఎల్ కోర్సులో 17 సీట్లు ఖాళీలు ఉన్నాయని కేజీబీవీ కళాశాల ప్రత్యేక అధికారిని ఎస్. కవిత ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన పదవ తరగతి పాసైన బాలికలు నేరుగా కోడేరు మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాలకు వచ్చి అడ్మిషన్ చేసుకోవాలని ఆమె సూచించారు.

## జిపి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులుగా లక్ష్మయ్య



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా జేఏసీ అధ్యక్షులుగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న గోగు లక్ష్మయ్యను జిల్లా గ్రామ పంచాయతీ ఉద్యోగులు శనివారం జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందని,నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్న సహ ఉద్యోగులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు,గ్రామపంచాయతీ ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్యను పరిష్కరించే వరకు వారికి అండగా ఉంటూ నా బాధ్యతలను నిర్వహిస్తానని అన్నారు.లక్ష్మయ్యకు మండల పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు,మండల ప్రముఖులు,ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ తిమ్మప్ప స్వామికి భక్తుల పూజలు



**మల్దకల్ మేజర్ న్యూస్ :** పేదల దేవుడు కోరిన కోరికలు తీర్చే ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో నిర్వహించే సప్తహ భజన మొదటి రోజు ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పెద్దొడ్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు నల్లారెడ్డి దంపతులు అన్నదానం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.

## దళితుల భూములను తిరిగి ఇవ్వాలి
## - సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు



**పాలమూరు మేజర్ న్యూస్:** దళితుల భూములను తిరిగి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రాములు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎనుగొండ శివారులోని దళితుల అసైన్డ్ భూముల్లో ఫారెస్ట్ అధికారులు మొక్కలు నాటడాన్ని వ్యతిరేకిస్తూ దళితుల భూములు తిరిగి ఇవ్వాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో టీటీడీ కళ్యాణం మండపం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మద్దతు తెలిపారు. ఎనుగొండకు చెందిన 25 దళిత కుటుంబాలు,50 ఎకరాల అసైన్డ్ భూమిని 100 సంవత్సరాలుగా సాగు చేస్తున్నారని తెలిపారు. దళితులు సాగుచేస్తున్న అసైన్డ్ భూమిని ఫారెస్ట్ అధికారులు ఆక్రమించుకొని మొక్కలు నాటడం సరైంది కాదని, తిరిగి అప్పజెప్పాలన్నారు. ఆర్ఓఆర్ ప్రకారం హక్కు పత్రాలు కల్పించాలని, భూముల వ్యవహారాన్ని తేల్చడానికి రెవెన్యూ సిబ్బంది సర్వే నిర్వహించాలని, దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్, సిపిఎం జిల్లా నాయకులు చంద్రకాంత్, రాజ్ కుమార్, దీక్షల నిర్వాహకులు ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు మల్లెపువ్వు శ్రీనివాసులు, భూ బాధితులు పాల్గొన్నారు.

## త్వరలో జిల్లా బిజెపి కార్యాలయం ప్రారంభం - నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో త్వరలో నూతన బిజెపి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ తెలిపారు.శనివారం ఆయన బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండురెడ్డి,జిల్లా బిజె పి అధ్యక్షుడు సత్య యాదవ్,పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్ తో కలిసి నారాయణపేట భార తీయ జనతా పార్టీ నూతన జిల్లా పార్టీ కార్యాలయాన్ని సంద ర్శించి జరుగుతున్న పనుల ను పరిశీలించారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ కొన్ని పనులు మిగిలి ఉన్నాయని వాటిని పూర్తి చేసి త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

# ప్రమాదవశాత్తు గాయాల పాలైన యువకుడిని పరామర్శించిన..



**మల్దకల్ మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మణ్ సోదరుడు గద్వాల జిల్లా కేంద్రంలో పని నిమిత్తం స్వగ్రామానికి తిరిగి వెళ్లే సమయంలో పరుమాల స్టేజి సమీపంలో బి.రవి ద్విచక్ర వాహనం ప్రమాదాన్నికి గురై పట్టణంలోని ఒక ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడిని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య పరామర్శించారు..అనంతరం వైద్య సిబ్బందితో మట్లాడి మెరుగైన వైద్యం అందజేయాలని సరితమ్మ సూచించారు.వీరి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,పెదొడ్డి రామకృష్ణ, పాతపాలెం ఆనంద్ గౌడ్, పటేల్ శ్రీనివాసులు, తిమ్మప్ప, ఇందువాసి వసంత్,అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్



**ఊట్కూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల లో శనివారం విద్యార్థుల ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు విద్యార్థుల చేత తయారు చేయబడిన రుచికరమైన వంటకాలు తల్లిదండ్రుల సహాయంతో తయారు చేసుకుని ప్రదర్శించారు తయారు చేసిన వంటకాలకు ధర నిర్ణయించి విక్రయించారు ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం విశాల్, విశ్రాంత ఉపాధ్యాయులు రోషిణప్ప మాట్లాడుతూ బాల్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల విద్యార్థులలో వ్యాపారం పై అవగాహన స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందే అవకాశం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం భాస్కర్,రాములు ,రఘువీర్, ఎం భరత్, లక్ష్మీకాంత్, రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల కులవృత్తిని దెబ్బతీసే ఆర్టికల్ 19 ఎత్తివేయాలి



**ఊట్కూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని నాయీబ్రహ్మనేతరులు సెల్యూన్లు నడుపోదన్ని ఊట్కూరు మండలం నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు తారకృష్ణ అన్నారు పుట్టుక నుండి చావు వరకు అన్నిట్లో ముందు ఉండే నాయి బ్రాహ్మణుల కులవృత్తిని ఇతర మతస్తులు చేయడానికి వీలు లేదు అలాగే కులవృత్తిని వేరేవాళ్లు చేయడం ద్వారా నాయి బ్రాహ్మణులు చాలా నష్టపోతున్నారు కాబట్టి ఆర్టికల్ 19 ని రద్దు చేయాలని హైకోర్టును కోరుతున్నాము ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోర్ల వెంకటేష్ ఉట్కూరు పట్టణ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగు మందు తాగి బాలుడు మృతి

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** పురుగుల మందు తాగి బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని జంగమయ్యపల్లిలో చోటుచేసుకుంది.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన ముష్టి గౌతమ్(16)చిన్నతనం నుంచి మతిస్థిమితం సరిగా ఉండేది కాదని,తల్లిదండ్రులు చెప్పిన మాట వినేవాడు కాదని,ఈనెల 17వ,తేదీన ఊరి బయట పురుగుల మందు తాగి ఉండటాన్ని చూసిన వ్యక్తులు తల్లిదండ్రికి సమాచారం ఇవ్వగా గౌతమ్ ను చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు,తండ్రి సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

# నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా స్థానిక ఎన్నికల్లో గెలుపు బిజెపి పార్టీదే:

## - బిజెపి నాయకుల డాక్టర్ ఎస్.ప్రకాష్ రెడ్డి,కొప్పు భాష



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** శనివారం రోజు జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై వనపర్తి జిల్లా స్థాయి కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథి హాజరైన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.ఎస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఏడాదిన్నరగా స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసిన రేవంత్ రెడ్డకి కోర్టు మెట్టికాయలు వేస్తే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు సన్నద్ధమవుతుందని స్థానిక ఎన్నికలపై బిజెపి శ్రేణులను కార్యోన్ముఖులను చేయడానికి కార్యాశాలను జరుగుతుందని వార్డు మెంబర్ సర్పంచి ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నిక ఏదైనా బిజెపి అన్ని స్థానాలలో అభ్యర్థులను పోటీకి నిలబెట్టాలని ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ ఏదైనా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎంపిక చేసి అభ్యర్థిగా నిలబెట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత పదకొండు యేళ్ళలో పేదలకు ఉచిత రేషన్ సన్న బియ్యం ఉజ్వల సిలిండర్లు సిసి రోడ్లు ఎల్ఇడి బల్బులు రైతు వేదికలు హరితహారం ద్వారా మొక్కల నాటే కార్యక్రమం ఉపాధి హామీ పథకం వైకుంఠధామాలు స్వచ్ఛభారత్ మరుగుదొడ్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇళ్ల నిర్మాణం విశ్వకర్మ యోజన ద్వారా చేతివృత్తుల వారికి బ్యాంకు రుణాలు ముద్రా రుణాలు వీధి వ్యాపారులకు స్వనిధి రుణాలు పీఎం శ్రీ ద్వారా పాఠశాలలకు అటల్ టింకరింగ్ ల్యాబు సౌకర్యాలు గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామీణ రహదారులు జాతీయ రహదారులు బేటి పడావో బేటి బచావో సుకన్య సమృద్ధి యోజన జీరో అకౌంట్ లు 14%ఆ% 15వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామపంచాయతీ కార్మికులకు %ఆ% సర్పంచులకు జీతాలు గ్రామపంచాయతీ నూతన భవనాల నిర్మాణాలు ఇలా అనేక సంక్షేమ పథకాలను గడప గడపకుకు తిరిగి బిజెపికి మద్దతు కూడగట్టినప్పుడే బిజెపి అభ్యర్థి గెలిచే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. మరో ముఖ్య అతిథి ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు సంస్థాగత ఎన్నికల జిల్లా ప్రభారీ కొప్పు భాషా మాట్లాడుతూ అబద్ధపు అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ స్థానిక ఎన్నికల్లో గెలిచే అవకాశం లేదని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పకుండా ఇవ్వాల్సిందేనని బీసీ రిజర్వేషన్లు రిజర్వేషన్లపై తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కార్యరూపం దాలిస్తే బీజేపీ మద్దతుతోనే సాధ్యమైందని అలా కాని పక్షంలో 42% రిజర్వేషన్ల పేరుతో బీసీలను మభ్య పెట్టాలని చూస్తే కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దోషిగా నిలబెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడగడానికి వచ్చే కాంగ్రెస్ కార్యకర్తలను తరిమి తరిమి కొట్టేలా ప్రజలందరిని జాగృతం చేయాలని గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతుగా నిలబడిన 63,000 మంది ఓటర్లను గడపగడపకు వెళ్లి కలిసి మరొక మారు మోదీ కి మద్దతుగా నిలబడి గ్రామాలను అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించాలని కోరుతూ ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరద్రుసాద్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు, మహిళా మోర్చా రాష్ట్ర సాహకోశాధికారి జ్యోతి రమణ,మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అలివేలమ్మ,జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, సుమిత్రమ్మ, ఏ సీతారాములు,ఆర్ వెంకటేశ్వర్,రెడ్డి,కోశాధికారి బాశెట్టి శ్రీనివాసులు జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా అధికార ప్రతినిధులు గజరాజుల, తిరుమలేష్,గోర్ల బాబురావు,మోర్చాల జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, గంధం ప్రవీణ్ ,మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము,ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యులు రంగస్వామి గౌడ్,సత్యనారాయణ, పి బాలరాజు, అజయ్ గౌడ్, భగవంతు,యాదవ్ మండల అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, వెంకటేష్,తిరుపతిరెడ్డి,బుచ్చిబాబుగౌడ్,చెన్నయ్య, క్రాంతి నాయుడు,బాలు నాయక్,మోర్చాల నాయకులు వెంకట్రాంరెడ్డి,కాటమోని కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ట్రయినిటి మోడల్ స్కూల్లో బోనాల పండుగ సంబరాలు...

## - అందరినీ ఆకట్టుకున్న పోతురాజు వేషం...



**మల్దకల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో శనివారం అక్షయ రెడ్డి గ్రూప్ ఆఫ్ స్కూల్ ఆధ్వరంలో న్యూ ట్రాయినిటి మోడల్ హైస్కూల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులతో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోతురాజు వేషంతో విద్యార్థి అందరినీ ఆకట్టుకున్నాడు. బోనాల పండుగ తెలంగాణలో హిందువులు ప్రత్యేక పండుగగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జూలై ఆషాడ మాసంలో నిర్వహించే బోనాలకు ఎంతో ప్రత్యేకత ఉంది. ఆ ప్రత్యేకతను విద్యార్థులకు వివరిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలసి బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. అమ్మవారి పాటలతో పాఠశాల పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ సభాస్తిన్ మాట్లాడుతూ... పాఠశాలలో విద్యార్థులతో కలిసి బోనాల పండుగ జరుపుకోవడం తమకెంతో సంతోషంగా ఉందని దాంతో పాటుగా పండుగ విశిష్టత ను విద్యార్థులకు తెలియజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జి ఆస్మా, ప్రైమరీ ఇంచార్జ్ ముబాశిర, ఉపాధ్యాయులు సుప్రీత ప్రమీల, లక్ష్మి, విజయలక్ష్మి, ప్రభావతి, లావణ్య, శంకర నాయుడు, ప్రభాకర్ పి ఈ టి, వెంకటరములు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామినాథన్ సిపారసులకనుగుణంగా మద్దతు ధరలు నిర్ణంచాలి

## - నూతన వ్యవసాయ మార్కెట్ విధాన బిల్లును రద్దు చేయాలి



**ఉట్కూరు మేజర్ న్యూస్ :** అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్)మక్తల్ డివిజన్ ప్రథమ మహాసభ ఊట్కూరు మండల కేంద్రంలో వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ సభలను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మక్తల్ డివిజన్ కార్యదర్శి అబ్దుల్ సలీంసార్ ప్రారంభించగా ముఖ్య వక్తగా హాజరైన అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ దేశంలో రైతుల పండించిన పంటలకు స్వామినాథ సిఫారసులకు అనుగుణంగా మద్దతు ధరలు నిర్ణయించి గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. 2014 లో బిజెపిపార్టీ తాము అధికారంలోకి వస్తే స్వామినాథ సిఫారసులకు అనుగుణంగా రైతులు పండిస్తున్న పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి వాటి అమలుకై మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేస్తామని, 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేసి రైతులను ధనవంతులుగా మారుస్తానని చెప్పారు. రైతులు తమ పంటలను నిలువ చేసుకొని మార్కెట్లో తమకు గిట్టుబాటు ధరకు అమ్ముకునే వెసులుబాటు కల్పించి మార్కెట్లో దళారీ వ్యవస్థను లేకుండా చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులకు గుదిబండగా మార్చారు. దేశ రైతాంగం కార్పొరేట్ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించి సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణ కోరుతూ నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. రైతు సంఘాల డిమాండ్ మేరకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. వీటిని అమలు చేయకపోగా దొడ్డిదారిన మళ్ళీ కార్పొరేట్ అనుకూలమైనటువంటి నూతన జాతీయ మార్కెట్ విధాన బిల్లును ఆమోదింప చేసుకోవడం జరిగిందన్నారు. దేశంలో దాదాపు 54 శాతం ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలో నట్టే విధంగా నరేంద్ర మోడీ విధానాలు ఉన్నాయని వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. అనంతరం అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) మక్తల్ డివిజన్ కమిటీ అధ్యక్షులుగా వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా జి కృష్ణయ్య, చంద్రాములు, ప్రధాన కార్యదర్శిగా ఆనంద్, సహాయం కార్యదర్శులుగా అంజప్ప, వెంకటేష్, 14 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జులై 25 న నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగు జిల్లా మహాసభలను రైతులు, ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా అధ్యక్షులు కిరణ్, అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్)జిల్లా అధ్యక్షుడు భగవంతు, నాయకులు చెంద్రములు,అంజప్ప, బాబు,ఎఐపికెఎమ్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నప్ప,కంకరాయుదు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి సామాజిక ప్రేమ్ కుమార్



**గద్వాల ప్రతినిధి మేజర్:** నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని సామాజిక విప్లవకారుడు ప్రేమ్ కుమార్ అన్నారు.. గద్వాల్ జిల్లా పిల్లి గుండ్ల కాలనీ వచ్చిన సందర్భంగా అక్కడి ప్రజల జీవన విధానం దుర్భరంగా ఉందని. వాళ్ళ జీవన. ప్రామా ణాలు చాలా కష్టతరంగా ఉన్నాయని. ప్లాస్టిక్ కవర్ తొ నిర్మించుకున్న వాళ్ళ గుడారాలు నివసించడానికి అనుకూలంగా లేవని. అందుకు గాను జిల్లా కలెక్టర్ దీనిపై దృష్టి ఉంచి వారికి ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ను కేటాయించాలని ఆయన అన్నారు. రాజకీయ నాయకులు కూడా పార్టీలకు అతీతంగా వారి అభివృద్ధి కి సహకరించి వారి జీవన విధానం మెరుగుపడే విధంగా తోడ్పాటు అందించాలని సామాజిక విప్లవకారుడు ప్రేమ్ కుమార్ అన్నారు.

# దొంగతనం కేసులో నిందితుని కి రిమాండ్



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** గతంలో కొల్లూరు గ్రామానికి సంబంధించిన మాల చంద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు పై నమోదైన క్రీమై.నెం %అశీ% :92/2025 దొంగతనం కేసులో నిందితునిగా ఉన్న మాల లక్ష్మణ్ పట్టుకొని విచారించగా తను దొంగతనం చేసిన విషయమును అంగీకరించారు నిందితుని నుంచి 50వేల రూపాయలు, 10 తులాల వెండి మరియు ఏడు గ్రాముల బంగారంను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని నిందితుని రిమాండ్ కు పంపనయినది ఇట్టి కేసును చేదించడంలో మంచి ప్రతిభ కనబరిచిన ఊట్కూరు ఎస్సై రమేష్ మరియు సిబ్బందిని సర్కిల్ ఐడి పార్టీ సిబ్బందిని డిఎస్పి శ్రీ నల్లపు లింగయ్య అభినందించారు.

# పురుగుల మందు తాగి మహిళా మృతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జింకల బీడు తాండ కు చెందిన శాంతి (36) అని గిరిజన మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి తాండాకు చెందిన శాంతి కుటుంబ తగాలతో క్షణికా విషయంతో కోళ్ల ఫారం చెట్టు విషపురుగుల కోసం పిచ్చికారి చేసే మందు తాగిందని వెంటనే భర్త వనపర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించగా మృతి చెందిందని డాక్టర్లు నిర్ధారించారు ఈ విషయంపై తండ్రి మూడవత్ లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవపంచినామా అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు మృతురాలికి ఒక కుమారుడు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

# పేకాట స్థావరంపై దాడులు ఎల్లయ్య



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో అప్పంపల్లి గ్రామ శివారులో కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, మరికల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఐదుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 6600 రూపాయలను, 05 సెల్ ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన వారి వివరాలు ఆకుల ఆంజనేయులు %ం/శీ% బాలస్వామి, జిన్నారం గ్రామం. ఆశి రెడ్డి %ం/శీ% సుధాకర్ రెడ్డి, అప్పంపల్లి గ్రామం. కార్తీక్ రెడ్డి %ం/శీ% బాల్ రెడ్డి, అప్పంపల్లి గ్రామం. లక్ష్మీకాంత్ రెడ్డి %ం/శీ% రామ్ రెడ్డి, అప్పంపల్లి గ్రామం. రవీందర్ రెడ్డి %ం/శీ% అనంతరెడ్డి, అప్పంపల్లి గ్రామం వ్యక్తులపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మరికల్ ఏఎస్ఐ ఎల్లయ్య తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు ప్రత్యేక పథకాలు అమలు చేయడం జరుగుతుంది. - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్





**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని, మహిళలు కోటీశ్వరులుగా ఎదగాలని గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. గట్టు మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే నియోజకవర్గం అన్ని రంగాలలో ముందుకు వెళుతుందన్నారు. గట్టు మండల అభివృద్ధి కోసం 780 ఇద్దరమ్మా గృహాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గట్టు మండలం గతం కంటే అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి చెందుతుందని, మండలం వ్యవసాయంపై ఆధారపడినందును వ్యవసాయానికి అవసరమైన ఇరిగేషన్ నీటి కాలువలు, త్రాగునీటి సదుపాయంతో పాటు రోడ్ల నిర్మాణం, విద్యాభివృద్ధికి విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయడం జరుగుతుందని ఎవరు కూడా నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు ప్రత్యేక పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం సోలార్ విద్యుత్ ప్లాంట్ లు, పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు, బస్సులకు యజమానులుగా చేస్తుందని అన్నారు. గోనుపాడు, అలంపూర్ లలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అలాగే పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం కేటాయించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళల కోసం ప్రభుత్వం కొత్తగా గట్టు మండలానికి 1,700 రేషన్ కార్డులు అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు పనులను వేగవంతం చేసి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసుకోవాలని కోరారు. అంతేగాక 2,030 కోట్ల రూపాయల రుణాలను మహిళా సంఘాలకు మంజూరు చేయడం జరిగిందని, ఏప్రిల్ మాసం నుండి సెప్టెంబర్ మాసం వరకు ఐదు కోట్ల రుణ మాఫీ చేయడం జరిగిందని తెలియజేశారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం చర్య చేపట్టినందున ఇట్టి అవకాశాన్ని సదివినయోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘం సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షలను బీమా పథకం క్రింద వారి కుటుంబానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మహిళలు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించి చదివించాలన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించాలని కోరారు. గట్టు మండలంలో ప్రస్తుతం 50 శాతం అక్షరాస్యత ఉందని, రాబోవు రోజులలో ఆడపిల్లలను బాగా చదివించి అక్షరాస్యతను 100 శాతానికి పెంచాలని ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం గట్టు మండల అభివృద్ధికి కోటి రూపాయలను మంజూరు చేయడం జరిగిందని, ఇట్టి నిధులతో గట్టు మండలంలో అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. మహిళా సంఘాల అభివృద్ధితో పాటు అక్షరాస్యతను పెంపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు రూ. 7.25 కోట్ల బ్యాంకు రుణాల చెక్కు, రూ. 47.96 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కు, లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ తో కలిసి శాసనసభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, సెర్ప్ డైరెక్టర్ జమున, మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల హనుమంతు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతి, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని..

## - ఎంఈఓ సుధాకర్ కు వినతి పత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు హన్మగాళ్ల బాల్ రాజ్



**రాజపూర్ మండల్ మేజర్ న్యూస్ :** ఏబీవీపీ శాఖ అధ్వర్యంలో మండల విద్య అధికారి సుధాకర్ ఎంఈఓ పట్టణంలో గుర్తింపు లేని పాఠశాలల మీద ఖఠినచర్యలు తీసుకోవాలి అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఏబీవీపీ నాయకులు హన్మగాళ్ల బాల్ రాజ్ మాట్లాడుతూ పుట్టగొడుగుల్ల పుట్టుకొస్తున్న ప్రైవేటు పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలి గుర్తింపు లేని పాఠశాలలను తీసేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా బీద బడుగు బలహీన వర్గాల పిల్లలకు చదువుని అందని మేడగ ప్రవేట్ పాఠశాలలు మారయా, మండల కేంద్రంలో నిర్వహిస్తున్నాయని వాపోయారు అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, పుస్తకాల పేరుతోటి విద్యను వ్యాపారంగ చేస్తున్నారు, రానున్న రోజుల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలలపై దాడి నిర్వహిస్తామని విన్నపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు హన్మగాళ్ల బాల్ రాజ్,మణికంఠ,బాలకోటి,చెందు, పవన్, దాస్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుల్లో రాణించాలి: పిసిసి సభ్యులు నరసింహారావు



**గండీడ్ మేజర్ న్యూస్:** విద్యార్థులు ఇష్టంతో చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని పిసిసి సభ్యులు నరసింహారావు అన్నారు. నరసింహారావు సొంత నిధులతో పెద్దవార్వాల్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజులలో విద్యార్థులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ జనార్దన్, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు బూట్లు పంపిణీ చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బాలస్వామి,వీరన్న, వెంకటేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి సంబరాలకు తరలిన మహిళ సంఘాలు



**అమరచింత, మేజర్ న్యూస్:** మక్తల్ నియోజకవర్గంలో శనివారం జరుగుతున్న ఇందిరా మహిళా శక్తి సంబరాలకు అమరచింత మండలం నుంచి మహిళ సమైక్య ఆధ్వర్యంలో నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అమరచింత మండల మహిళా సమైక్యకు మంజూరైన ఆర్టీసీ అద్దె బస్సుకు ఎంపీడీవో శ్రీరామ్ రెడ్డి, సమైక్య ఏపిఎం కృష్ణవేణి, కాంగ్రెస్ నాయకులు పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం బస్సులో మక్తల్ లో జరుగుతున్న మహిళా శక్తి సంబరాలకు తరలి వెళ్లారు, ఈ కార్యక్రమంలో ఏపిఎం కృష్ణవేణి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్, మండల పట్టణ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, అరుణ్ కుమార్, సిసి లు తిరుపతమ్మ, బిసన్న,నిజాం, నాయకులు విష్ణు, తిరుమలేష్, వెంకటేశ్వర్ రెడ్డి, తౌఫిక్, ప్రకాష్ ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటికి ఇబ్బంది పడుతున్న ప్రజలు

### - పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం 8వ వార్డు లో ఎత్తైన గుట్టపై బుడగ జంగాల వారు నివాసం ఉంటున్నారు. వారు తాగు నీటి సమస్య తో ఇబ్బంది పడుతున్నారు మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని మంచి నీటి కోసం బిందలు పట్టుకుని ఇతర కాలనీలకు పోతున్నామని ఎమ్మెల్యే, కలెక్టర్ లు స్పందించి తాగు నీరు అందించాలని కోరుచున్నారు. వనపర్తి పట్టణం శ్రీనివాసపురం 8 వ వార్డులో గత పది రోజుల నుంచి మంచినీటి సమస్య ఉన్నా పట్టించుకునే నాయకులు, అధికారులు లేరని జంగాల మహిళలు వాపోవుచున్నారు. వాటర్ లైన్ మెన్ కు ఫోను చేసిన పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు వనపర్తి పట్టణం సంబంధించిన 7వ వార్డు పీర్లగుట్ట వాటర్ ట్యాంక్ నుంచి బుడగ జంగాల గుట్టకు మిషన్ భగీరథ ద్వారా పీర్లగుట్ట జంగాలగుట్ట లక్ష్మీ నరసింహ కాలనీ,సాగర్కాలనీకి నీళ్లు విడుదల చేయడంతో సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారానికి ఒకసారి నీళ్లు విడుదల చేయడంతో నీరు సరిపోక ఇబ్బందులు పడుతున్నామని మహిళలు వాపోయారు. బుడగ జంగాల కాలనీలో 500 ల కుటుంబాలు నివసిస్తున్నారు. అక్కడ నీటి సరఫరా సరిగ్గా లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్న ఎవరికి పట్టడంలేదన్నారు.ఎమ్మెల్యే, కలెక్టర్, మున్సిపల్ అధికారులు స్పందించి బుడగ జంగాల కాలనీకి తాగు నీరు అందించాలని కోరుచున్నారు.

## నూతన సబ్ స్టేషన్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న రాంపూర్ ,కోయిల కొండ, అంకిళ్ల గ్రామపంచాయతీల లో నూతన సబ్ స్టేషన్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నూతన సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేయడం వలన మండలంలో లోవోల్టేజ్ సమస్య ఉండదని తెలిపారు. అదేవిధంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఐ మ్యాక్స్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాహశీసిల్దార్ రాజ గణేష్, ఎంపీడీవో కాలప్ప, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వైవిధ్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, రాము నాయక్, విక్రమ్ తేజ్ గౌడు , సంగ నోనిపల్లి యాదయ్య, సంపత్ కుమార్ , గోవర్ధన్ రెడ్డి, రవి నాయక్, రామస్వామి, రవి యాదవ్, అఖిల్ నాయక్, గార్లపా డుమల్లికార్జున్ గౌడ్, కమ్మరి నరేష్, మడుగు వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల పోస్టుల నియామకానికి దరఖాస్తులు చేసుకోండి : కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలోని ఏరియా ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (1), సివిల్ అసిస్టెంట్ సర్జన్ (1) పోస్టులను ఒప్పంద ప్రాతిపదికన ఒక సంవత్సరం కాలానికి భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుకున్నట్లు జిల్లా కలెక్టర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల సేవల నాణ్యతపై ఆధారపడి నియామక కాలాన్ని పొడిగించవచ్చని తెలిపారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టు కొరకు అనస్థీషియా / జనరల్ సర్జన్/ఫారెన్సిక్ మెడిసిన్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ పోస్టులో ఎంపిక అయిన వారికి రూ.ఒక లక్ష వేతనం ఉంటుందన్నారు. అదే సివిల్ అసిస్టెంట్ సర్జన్ (1) పోస్ట్ కు %వీదీదీూ% చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని జీతం 52,351/- రూ.లు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. 01.07.2025 నాటికి అభ్యర్థుల కనీస వయస్సు 18 సంవత్సరాలు, గరిష్ఠ వయస్సు 46 సంవత్సరాలు కలిగి ఉండాలి. ఎస్సీ, ఎస్టి, బీసీలకు 5 సంవత్సరాలు, మాజీ సైనికులకు - 3 సంవత్సరాలు (సైన్యంలో చేసిన సేవ కాలానికి అదనంగా) దివ్యాంగులకు - 10 సంవత్సరాలు వయో పరిమితి సడ లింపు ఉంటుందని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారం స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా సూపరింటెండెంట్, జిల్లా ప్రధాన ఆసుపత్రి, మహబూబ్ నగర్ (కార్యాలయం: ఏరియా ఆసుపత్రి, జడ్చర్ల)కు జూలై 28లోపు పంపాలని తెలిపారు. గడువు ముగిసిన తర్వాత వచ్చిన దరఖాస్తులు తిరస్కరించబడతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ను సంప్రదించాలని సూచించారు.

# ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి

- అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పది
- సమాజం మార్పు చదువుతోనే సాధ్యమవుతుంది
- విద్యార్థి దశ నుండి చదువు క్రమశిక్షణ, జ్ఞానం ఉన్నత లక్ష్యం
- లాంగ్వేజ్ మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే






**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల లో హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే చేతుల 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. నూతనతరగతి గదులను రిబ్బన్ కటింగ్చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యేకి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, శాలువాకప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. మెటీరియల్ తయారుచేసిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్ఛం జ్ఞాపకం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు చదువుకోవాలని చదువుతూనే ఏదైనా సాధ్యమవుతుంది చదువు వల్ల మనకు జ్ఞానం పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు ప్రతి ఒక్కరు చదువుకోవాలని వారి తల్లిదండ్రులు విద్యార్థులకు పాఠశాలకు పంపాలి. ఇప్పుడిప్పుడే గ్రామీణ ప్రాంతాలలో ఇప్పుడిప్పుడే కొంత ప్రజలలో చైతన్యం చైతన్యం రావడం జరిగింది. ప్రతి ఒక్క వారి పిల్లలను మంచిగా చదువు ఆలోచించడం జరుగుతుంది. ప్రభుత్వం కూడా గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత మైన విద్యను అందించడం జరుగుతుంది. అత్యున్నత విద్యకు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా గద్వాల లోని గురుకుల పాఠశాలలు, ఇంటర్ , డిగ్రీ, పీజీ పాలిటెక్నిక్, మెడికల్ నర్సింగ్ కాలేజీలను తీసుకురావడం జరిగింది. అన్ని రకాల విద్య కోర్సులను కూడా గద్వాలలో తీసుకురావడం జరిగింది ప్రతి ఒక్క విద్యార్థి ఇతర ప్రాంతాలకు వెళ్లే చదువుకునే పరిస్థితి లేకుండా గద్వాల చదువుకొని భవిష్యత్తులో అత్యంత స్థాయికి ఎదగాలి కోరారు. హెల్పింగ్ హాండ్స్ వారు గద్వాల తాలూకాలోని పదో తరగతి విద్యార్థులకు లాంగ్వేజ్ మెటీరియల్ తయారుచేసి విద్యార్థులకు అందజేయడం చాలా సంతోషంగా ఉందని. చాలా గొప్ప విషయం అని, ఈ సందర్భంగా హెల్పింగ్ ట్రస్ట్ చైర్మన్ రత్నసింహారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే విద్యార్థులు ఈ మెటీరియల్ను ఉపయోగించుకుని జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత శాతం పెంచి గద్వాల నియోజకవర్గం, మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు రత్నసింహారెడ్డి మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలలో చదువుకునే పదో తరగతి విద్యార్థులకు మా ట్రస్ట్ తరఫున ఉచితంగా మెటీరియల్ను తయారు చేసి అందజేయడం జరుగుతుంది. ఇకముందు కూడా పేద విద్యార్థులకు మాస్ట్రస్ట్ తరఫున ఇదే విధమైన సహాయ సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు రత్నం సింహా రెడ్డి దంపతులు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ మాజీ కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, పూడూరు కృష్ణ, శ్రీను ముదిరాజ్, నరహరి గౌడ్, రామకృష్ణ శెట్టి, రిజ్వాన్ బంగి సుదర్శన్, నాగులు యాదవ్, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, రిటైర్డ్ హెడ్మాస్టర్ కృష్ణసార్, జిల్లా విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు ఆత్మ విశ్వాసంతో చదవాలి

### - కేటిదొడ్డి కస్తూర్బా విద్యార్థినీలకు అవగాహన చేసిన బిజెపి జిల్లా డీకే స్నిగ్ధ రెడ్డి



**కేటిదొడ్డి మేజర్న్యూస్:** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను స్నిగ్ధా రెడ్డి సందర్శించారు.. నాలుగు రోజుల క్రితం ఆత్మహత్యాయత్నం కు పాల్పడిన సాయి శృతి సంఘటనపై స్పందించిన ఆమె విద్యార్థినీలకు ఆత్మవిశ్వాసం పై అవగాహన చేశారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివించాలని కోరుకుంటారని తెలిపారు. వారికి తగినట్లు విద్యార్థినిలు చదువును ఇష్టంతో చదవాలని సూచించారు అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతారని వివరించారు.. అన్ని రంగాలలో మహిళలు దూసుకుపోతున్నారని వారిని ఆదర్శంగా తీసుకుంటే మీరు కూడా వారి లాగానే ముందుంటారని వివరించారు.. హెూం సిక్ అనేది కొద్ది రోజులు ఉంటుందని నేను కూడా హాస్టల్లో కొంత అనుభవించానని వివరించారు.. అయితే మనలాగే అందరూ ఇక్కడే ఉంటారు కాబట్టి వాళ్లందర్నీ చూస్తూ మన భయాన్ని పోగొట్టుకొని మన లక్ష్యాన్ని ముందుకు తీసుకుపోవాలని విద్యార్థినీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ,అసెంబ్లీ కి పోటీ చేసిన అభ్యర్థులు బలిగేరా శివారెడ్డి, ఓబీసీ మోర్చ అధ్యక్షుడు దేవదాస్, కేటిదొడ్డి మండల అధ్యక్షుడు శ్రీ పాద రెడ్డి, భగత్ రెడ్డి,నాగరాజు,బిజెపి నాయకులు గాంజసాయి,నాగమల్లయ్య, రంగ స్వామి తదితరులు ఉన్నారు.

## పర్దిపూర్ రిజర్వాయర్ నుంచి ఊక చెట్టు వాగులోకి నీటి విడుదల

### - అలుగు పారడంతో కనువిందు చేస్తున్న దృశ్యం



**చిన్నచింతకుంట, మేజర్న్యూస్:** మండలంలోని పరిధిపూర్ గ్రామ సమీపంలో గల రిజర్వాయర్ శనివారం అలుగుపాడుతూ కనువిందు చేస్తున్నది. ఎగువన కురిసిన వర్షాలతో పాటుగా జూరాల నుంచి ఉంద్యాల పంప్ హౌస్ ద్వారా కోయిల్ సాగర్ ప్రాజెక్టులోకి వెళ్లే నీరు పర్దిపూర్ రిజర్వాయర్ గుండా తీలేరు సమీపంలోని పంప్ హౌస్ నుంచి కోయిల్ సాగర్ ప్రాజెక్టులోకి చేరుతాయి. ఈ క్రమంలో పరిదీపూర్ రిజర్వా యర్ నిండుకుండలా మారింది. దీంతో పర్దీపూరు గ్రామ సమీపంలో ఆలుగు పాడుతుండడంతో చూపరులను ఎంతో కనువిందు చేస్తున్నది. ఈ అడుగు ద్వారా నీటి ఉధృతి మన్నేవాగు గుండ చిన్నచింతకుంట మండలం లోని ప్రధాన ఊక చెట్టు వాగు లోకి చేరి ఎదులాపూర్, చిన్నచింతకుంట, కురుమూర్తి, అల్లిపూర్ చెక్ డ్యాంలకు చేరనుంది. దీంతో చెక్ డ్యాములు నిండుకుండల్లా మారనున్నాయి. భూగర్భ జలాలు కూడా మరింత పెరిగేందుకు దోహదపడుతుంది .అని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా :
పాన్గల్, పెబ్బేరు, ఖిల్లఘణపురం, కొత్తకోట, వీపనగండ్ల, వనపర్తి క్రైమ్, ఆత్మకూర్, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు
సంప్రదించాల్సిన నెంబరు
9948271112